
# సజీవ శిల్పం!

★

రచన :

శ్రీ జి. యస్. కె. సాయిబాబా.



ఇప్పుడే ఆఫీసునుండి వచ్చిన ప్రకాష్ వుస్సురంటూ కుర్చీలో చతికలపడ్డాడు. చేతిలోని ఫైల్సు ప్రక్క టీపాయ్‌పైవుంచాడు.

తనభార్య మోహిని, స్నేహితుడు మనోహర్ దేనికో పగలబడి నవ్వుతున్నట్లు వాళ్ళ నవ్వులు వినిపించసాగాయి.

ప్రకాష్ వళ్ళు భగభగ మండి పోయింది. వెధవ హాస్యాలకు వేళా, పాళాలేదు. వీళ్ళచనువ్వు ప్రవర్తన రాను, రాను అసహ్యకరంగా తయారవుతున్నాయి. ఛి ఛీ ఎవరే మనుకుంటారో అని లేదు. ఏమిటా విరసబడి నవ్వటం? కుర్చీలోంచి లేచి మెట్లెక్కి మేడపైకి వెళ్ళాడు.

గదితలుపులు తీసివున్నాయి. లోన ప్రవేశించబోయి గుమ్మంవద్దే నిల్చున్నాడు.

మనోహర్ విలాసంగా సిగరెట్ కాలుస్తున్నాడు. మోహిని పొట్ట చేత్తోపట్టుకుని పడీపడీ నవ్వుతూ అబ్బ ఛోబాబూ! నీ మాటలకు నవ్వలేక ఛస్తున్నాను. యూ సిల్లీ! అంటూ చేతిపై కొట్టింది మోహిని.

“అరె! ఏమిటిది మోహిని? తలనీళ్ళోసుకున్నావా? ఆహ్హా ఏమనీ అందం! ఈ ఫానుగాలికి నీముంగురులు ఎగురుతుంటే... ముద్దుగా నవ్వులా నూస్తుంటే... ఆ బుగ్గపై ఆచిన్న చుక్క నీ అందాన్ని ద్విగుణీ కృతం చేస్తోంది. అంటూ వేలితో బుగ్గపై రాశాడు.

ఆ దృశ్యం చూసిన ప్రకాష్ మనసు ఆవేదనకు గురయింది. సన్నని మంట హృదయంలో లేచింది. యిరువురూ తన్ని గుర్తించలేదు. యిద్దరూ తన్మయత్వంలో మునిగి తేలుతున్నారు. సారీ! అన్నాడు ప్రకాష్.

ఉలిక్కి పడ్డారిద్దరూ ఒకేసారి. హలో! ప్రకాష్! కమాన్, ఎప్పుడొచ్చావ్? తనప్రక్కకుర్చీ చూపుతూ ఆహ్వానించాడు మనోహర్.

మనస్సు వుగ్గబట్టుకుంటూ థాంక్యూ! అని కూర్చున్నాడు. ఏమిటీ నవ్వులన్నీ మీరే పంచుకున్నారు. కుతూహలం కనపర్చిముందుకు వంగాడు.

అబ్బే! ఏంలేదు! అంటూ కాఫీతెస్తాను లేచి లోనికి వెళ్ళింది మోహిని. అడిగిన ప్రశ్నకి సమాధానం రాక పోవటంతో హృదయం భగ్గుమంది ప్రకాష్‌కి.

ప్రకాష్ ఏమిటి విశేషాలు? ఆఫీసు పన్లెలావున్నాయి. పూర్తయిన సిగరెట్ కిటికీలోంచి బైటకు విసిరేస్తూ అడిగాడు మనోహర్. యథా రాజా! తథాప్రజా! మామ్మూలే రొటీన్! ముక్తసరిగా సమాధానం యిచ్చాడు. మనోహర్ మౌనం దాల్చాడు. వాతావరణం నిశ్శబ్దంగావుంది.

ఆ వాతావరణం భంగం చేస్తూ లోనప్రవేశించింది మోహిని. ఏమిటి ఈరోజు తూర్పు, పడమరలు మౌనంగా వున్నారు. మీరిద్దరూ కామ్‌గావుండటం రికార్డ్‌బ్రేక్! చర్చనీయాంశమే దొరకలేదా! ప్రకాష్‌కి కాఫీ కప్పు

అందిస్తూ అడిగింది మోహిని నవ్వుతూ.

"ఈ రోజు మీ శ్రీవారెందుకో సీరియస్‌గా వున్నారు." ! అన్నాడు మనోహర్ ఆమె అందించిన కప్పు అందుకుని ఫిఫ్ చేస్తూ.

"ఆఫీసు గొడవలా ? దగ్గరగావచ్చి జుట్టులోనికి వ్రేళ్ళు జొలిపి ఆప్యాయంగా నిమురుతూ అడిగింది ప్రకాష్‌ని.

మనసే గొడవపెడుతుంది ! ఎంత ఆపుకుందా మన్నా కంఠంలో కఠినత్వం దాచుకు పోలేకపోయాడు.

మనోహర్, మోహిని నివ్వెరపోయారు. కుర్చీలోంచి లేస్తూ సారీ ప్రకాష్ మరోసారి కలుస్తాను ! మోహినీ వస్తా ! అంటూ బూట్లు టకటకలాడించుకుంటూ క్రిందికి దిగిపోయాడు. మరుక్షణం బుల్లెట్ దడ దడలాడు కుంటూ రోడ్డుమీదకు దూసుకుపోవటం కిటికీలోంచి గమనించారు భార్యాభర్తలు.

"ఏమండీ !"

'ఏమండి ?' వ్యంగ్యంగా అన్నాడు ప్రకాష్ 'ఈ రోజు ఏమిటి మీ ధోరణి అదోలావుంది' ?

"ఏం వుండకూడదా ?"

"అబ్బే ! నాతో చెప్పకూడదా ? మనోహర్ మీ సమాధానానికి చిన్నబుచ్చుకున్నట్లున్నది.

'మనోహర్ ! మనోహర్, అబ్బ, అతని పేరుతప్ప మరోధ్యాసలేదా ? చిరాగ్గా అన్నాడు.

"అతనంటే గౌరవించి ప్రాణంపెట్టేమీరేనా యిలా మాట్లాడేది" ? నిర్ఘాంతపోయింది.

"నిజమే అది ఒకానొకప్పుడు ! యిప్పుడు కాదు ! కర్కశంగా అన్నాడు.

"మరిప్పుడు ?"

"ద్వేషమా ?"

"అవును ద్వేషమే !"

No. 4964

పవర్‌వారి మూడు రత్నములు

★ పవర్ స్కూల్ ★ పవర్ బ్యూటి

మా ప్రత్యేక తయారింపులు : ★ మాచ్ లెస్ ★ పైలెట్ ★ పవర్ ఇంటర్ లాక్ ★ బాలాజీ ఫేన్సీ జెట్టీలు మరియు కలర్ శర్టులు.




ఇవిగో :—

మీకు హాయినిచ్చే

బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్లతయారీలలో...ఇదొక అపూర్వ కానుక ...

- కెమి బనియన్లు -

—: వివరములకు :— Phone : 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

"దేనికి?...

"నీకు తెలియదా? తెలిసి నాటకమా?...

"అంటే...మీరు...మీరు..."

"మీ యిద్దరిన్నీ అనుమానిస్తున్నాను"

"ఏమండీ! మీరు...మమ్మల్ని...ఆపై మాట్లాడలేక పోయింది. దుఃఖంతో కంఠం పూడుకుపోయింది."

"ఏం మీరలా ప్రవర్తించగా లేంది...నేననుమానిస్తే బాధా?

"చాలండీ, చాలు, నేనిక వినలేను......వినలేవు. ఎందుకు వింటావు. ఆ మనోహర్ గాడి మాటలంటే పడీ పడీ నవ్వొచ్చు...సిగ్గూ, శరం విడచి ఏమిటీ వెకిలి చేష్టలు వెధవపనులు...ఛి ఛి! ఒకసారలా చూడు, అందరూ ఏమనుకుంటున్నారో...మనిషన్న వాడెవడూ భరించలేడా మాటలు అసహ్యంగా అన్నాడు ప్రకాష్.

"వెధవలోకం! అట్లు అనుకుంటుంది. దానితో మనకిపనేమిటి? లోకం గుడ్డిది. చెవులు తప్ప కళ్ళులేవు. చూడని దానికి రంగులు పూసి, చిలవలు పలవలు చేర్చి మంచిని నాశనం చేయటమే దానిపని.

"మీరు చేసిందిమంచిదా? మీ ప్రవర్తన హర్షించదగిందా? పరాయి మగాడి దగ్గర వెకిలి నవ్వులు, పరాయి భార్య బుగ్గ స్పృశించి అందాన్ని వర్ణించటం మెచ్చదగినపనా? శభాష్ చేసే నీతిలేని పనులకు 'మంచి' అనే మేలిముసుగు కప్పినంత మాత్రాన చెడు, మంచిగా మారదు.

"మనోహర్ పరాయివాడా? నేనతనికి పరాయి దాన్నా? స్నేహితుడండీ. స్నేహానికి ప్రాణమిచ్చే ఉత్తముడండీ! అతన్నా అనుమానించేది? దుఃఖంతో కంఠం పూడుకుపోయింది.

"లేదు, వాడు మగాడు వాడికి బుద్ధిలేదు. అటువంటి బుద్ధివున్నా 'రసికుడ' నే ముద్రఎప్పుడో కొట్టింది లోకం మగాడికి. ఆడదానివి పెళ్ళయిన దానివి, భర్తతో కాపురం వెలగబెడుతున్న దానివి. నీ బుద్ధేమయింది?"

ఈ రోజు మీకేదో అయింది. ఎప్పుడూ లేనిది ఏమిటీ మాటలు చేష్టలు? పది సంవత్సరాల నుండీ కాపుం చేస్తున్నాను. యిద్దరు పిల్లలతల్లిని. భర్తే దైవంగా పూజిస్తూ అణకువగా మసలే ఆడదాన్ని నాపై మీకెందుకింత అనుమానం? ఎన్నడూ లేనిది ఏమిటిది?...

"మోహినీ! నిప్పులేనిదిపొగరాదు. ఆ పొగతోయింకెన్ని జరగాలో జరుగుతాయో? వ్రేలెత్తి చూపించుకోలేని వంశం మాది. స్వచ్ఛమైన పాలలాంటి మన కాపురంలో విషబిందువు ఆ మనోహర్. పాలని పాడు చేయక వూరుకుంటుందా ఆ విషబిందువు..."

మనోహర్ అటువంటివాడు కాదు. మీరు నమ్మినా నమ్మకపోయినా మనపిల్లలపై ఒట్టేసి చెప్తున్నాను. మనోహర్ కి నాకూ ఎటువంటి సంబంధంలేదు. అతనూ, నేనూ చిన్ననాటి స్నేహితులం మాత్రమే. అతనిది కళాహృదయం. అందం ఎక్కడున్నా ఆరాధిస్తాడు పూజిస్తాడు. దానికోసం ప్రాణమైనా కోసి యివ్వగల సహృదయం. అతను చిన్నప్పటినుండీ అంతే. నేను కనిపించినా, నా అందం చూసినా పరవశిస్తాడు. పొగడుతాడు. స్పిన్నింగ్ బ్యూటీ అంటాడు. ఆ అందాన్ని సదా కాపాడుకోవటానికెన్నో చిట్కాలు చెప్తాడు.

నా అందాన్ని ప్రేమిస్తున్నానంటాడు. దాన్ని పాడవకుండా కాపాడుకోవటం బాధ్యతకాదా అంటాడు. నాపై అతని ప్రేమ ఎన్నియుగాలైనా తరగదు మారదంటాడు. కలకాలం నా అందం అలా చూస్తూనే గడపాలంటాడు.

"నీ శరీరాన్ని స్పృశించటం ఆరాధనేనా?...తీక్షణంగా చూస్తూ అన్నాడు. ప్రకాష్.

మనసులో ఏ దురుద్దేశం లేకుండా స్పర్శించటంలో తప్పులేదే. ప్రేమ పలురకాలు. ఒక వ్యక్తిని అభిమానించి ప్రేమించేది ధనప్రేమ, భార్యాభర్తలుప్రేమించేది అనురాగం. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళ మధ్య ప్రేమ సోదర ప్రేమ, స్నేహితుల మధ్యస్నేహమయ ప్రేమ, తల్లీబిడ్డల మధ్య మాతృప్రేమ, మా యిద్దరి మధ్యవున్నది అమర ప్రేమ. బ్రతికినా చచ్చినా మాతోనే వుంటుంది. దీనికి, నిప్పుకు చెదలు ఎలాపట్టదో ఈ ప్రేమకూ అంతే నిష్కల్మష ప్రేమకు ఏ కల్మషం అంటదు.

యికపోతే అతను నన్ను స్పర్శించటం నేనొక అందమైన సజీవ శిల్పాన్ని, శిల్పాన్నిచూచే వారికి ఆకర్షణ కలుగుతుంది. అందాన్ని ఆరాధిస్తారు పని తనానికి శిల్పి చాతుర్యానికి మెచ్చుకుంటారు. కొంత మంది మరొక శిల్పాన్నిచూడగానే మొదటి శిల్పాన్ని మరచి

# సమాధి

★

రచన : "శ్రీ రాజ"

(గత సంచిక తరువాయి)

అందుకే అట్నుంచి, ఆవేళ నేను గేటు ఎక్కి ఇవతలివైపున గెంతుదామనుకున్నాను మొదటిసారిగా. కొంచెం ప్రయత్నం తర్వాత కష్టమనిపించింది. అయినా ప్రయత్నించేను కాబట్టి విడువలేదు. మళ్ళీ ఎప్పుడూ అబద్ధం చెప్పవద్దు అనేది. అలా చెప్పి "హరిశ్చంద్రుడి కథను" ఇది చాల తప్పు. ఇలా ఉండకూడదు. ఇంత పెద్ద పెద్ద ఆపదలువచ్చినప్పుడు అబద్దాలు ఆడకతప్పదు. అటువంటప్పుడు మనల్ని మనం కాపాడుకోవడమే పాపమనేది. ఇలా ఎన్నెన్నోనీతులు చెప్పేది. అందుకనే నే నెప్పుడూ అబద్ధమాడలేదు అని అన్నాడు. తరువాత కొద్దిసేపు మౌనంగా ఉండి లేచాను.

ఇదంతా ఆలకించి, ఆలోచిస్తూ ఆ రోజుకు అక్కడ సెలవుతీసుకొని ఇంటికి బయలుదేరాను కాని మస్తిష్కమంతా వివిధరకాలైన భావాలతోనిండిపోయింది. ఆహా ఏమీ వీరి ప్రేమ. ఒక మాస్లిము యువతికి, ఒక హైందవబాలునికి ఏమి అనురాగబంధము. అవును. వారు భారతీయులు, అని ఎంతో పట్టరాని ఆనందంతో జీవితంలో క్రొత్త పాఠం నేర్చుకున్నానన్నట్టు పొంగిపోయాను. ఆ ఆనందంతో అతడు చెప్పిన నీతులకు, పాఠాలకుగాను ఆ కుర్రవాడి ఋణం తీర్చుకోవడానికి, వేగంగా ఆ కుర్రవాడు కోలుకోవడానికి నా జీవితంలో ఎంతో ఖర్చు పెడదామనుకున్నాను. తరువాత ఆ కుర్రవాడికి కొంత డబ్బు ఖర్చుపెట్టి, ఏదో ఒక చిన్నజాబ్ చూసి, ఆ హిందూముస్లిముల ప్రేమానురాగాల్లో తనూ వాటిని పంచుకుందామనుకున్నాను నా కిష్టయను హృదయంతో. ఈ ఆలోచనరాగానే మరింత పొంగిపోతూ నిజంగా ఆ మూడు మతాల కలయిక జరిగే తరుణంకన్న ఆ భారతమాతకంటే, ఆ అల్లా కంటె ఆ శివుడికంటే, ఏసుకంటే ఎవరికన్నా కానలసిందే ముంది? ఈ విధమైన ఆలోచనలతో ఆ వేళ ప్రశాంతంగా నిద్రపోయాను.

ఆ మరునాడు ఆసుపత్రికి ఒక సజ్జులో కొన్ని పళ్ళు, ఒక రొట్టె, ఒక ఫ్లాస్కునిండా పాలు తీసుకెళ్ళాను ఆతృతగా. తీరా అక్కడ నాకు నిరాశగా ఆ కుర్రాణ్ణి ఐస్ బాక్సులో చూపించారు. అంతే, వెంటనే నాకు మతిపోయింది. కళ్ళు తిరిగినట్లనిపించాయ్. ఇంకక్కడ నిలబడలేక పడిపోతానేంటో అనిపించింది. మళ్ళా నా కెప్పుడు తెలివి వచ్చిం

---

పోతారు. కొంతమంది మరువలేరు. ఆ శిల్పం దిగువ చిన్న బోర్డు 'డోన్ట్‌టచ్ మి' అని వుంటుంది. అయినా కొంతమంది కుతూహలాన్ని ఆపుకోలేక అప్యాయంగా మెచ్చుకోలుగా స్పర్శిస్తారు అటువంటప్పుడు ఆ శిల్పానికే భావం కలుగుతుంది?

"అలాగే నాకూ ఆ భావమే, అతనికి ఆ దృష్టే. "ఓహో? ఏం భావం. ఏం దృష్టి! ఆ భావం ఆ దృష్టి ఆ ప్రేమ వున్నప్పుడు పెళ్ళి చేసుకోవచ్చుగా?...వ్యంగ్యంగా అన్నాడు. హరిహరీ! ప్రేమ పవిత్రమైంది. పెళ్ళి బాంధవ్యం ముడివేసేది. ప్రేమవేరు, పెళ్ళివేరు. ప్రేమను పెళ్ళికి ముడిపెట్టకూడదు. అలా అయతే ఆ ప్రేమ శాపమై జీవితాలను బలిగొంటుంది. ప్రేమగొప్ప మహత్తరవరం. దాని విలువ తెలిసినవారెవరూ తేలిగ్గా మాట్లాడరు, కించపరచరు. ప్రేమ దొరకటమే ఒక వరం. దొరికిన వరాన్ని ఆరాధించి పూజించాలి. స్వార్థం కోసం వుపయోగించకూడదు.

(సశేషం)